




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 182 సోమవారం 07-07-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..


## డిజిటల్ హైవేలు!

**జాతీయ రహదారులు ఇక స్మార్ట్‌గా..**

**రోడ్లపై ఏఐతో కూడిన సీసీ కెమెరాల ఏర్పాటు**

**రాష్ట్ర పోలీసు, రవాణా శాఖకు అనుసంధానం**

**ప్రమాదాలు జరిగితే వెంటనే కమాండ్ కంట్రోల్**

**సెంటర్‌కు లొకేషన్, కి.మీ. నంబర్‌తో సహా వివరాలు**



హైదరాబాద్, జూలై 6: జాతీయ రహదారులపై ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం సరికొత్త చర్యలు తీసుకుంటోంది. రోడ్డుపై నిబంధనలను ఉల్లంఘించి వాహనాలు నడిపేవారిని నియంత్రించేలా దేశంలోని పలు జాతీయ రహదారులను డిజిటల్, స్మార్ట్ హైవేలుగా మార్చాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలంగాణ పరిధిలో ఉన్న పలు కీలక రహదారులను కూడా డిజిటల్, స్మార్ట్ రోడ్లుగా మార్చనుంది. ఈ మేరకు ప్రతి రోడ్డుపైనా అత్యంత అధునాతనమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి.. వాటిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో అనుసంధానం చేయనున్నారు. ఏఐతో అనుసంధానమైన కెమెరా వ్యవస్థను రాష్ట్ర పోలీసు, రవాణా శాఖకు అనుసం?ధానం చేస్తారు. దీంతో రోడ్డుపై వాహనం ఎలా వెళ్తోంది, ఎంత స్పీడ్‌తో వెళ్తోందనే విషయంతోపాటు సవ్య దిశలోనే వెళ్తోందా, లేదా అనేదీ తెలిసిపోతుంది. తద్వారా.. నిబంధనలను ఉల్లంఘించి వాహనం నడిపిన వారికి జరిమానా పడడంతోపాటు వాహన ప్రయాణ వీడియో కూడా ఫోన్‌కు వచ్చేస్తుంది. ఇప్పటికే ఢిల్లీ–గురుగ్రామ్‌ను కలిపే ద్వారక ఎక్స్‌ప్రెసవేపై ఏఐతో పనిచేసే సాంకేతిక విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇదే విధానాన్ని దేశంలోని ఇతర రహదారులతోపాటు తెలంగాణలోనూ అమలు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో రాష్ట్రంలోనూ డిజిటల్ హైవే పనులు అమల్లోకి వచ్చాయి. ప్రస్తుతం మొదటి దశలో భాగంగా హైదరాబాద్–నాగ్‌పూర్ మార్గం (ఎన్.హెచ్–44)లో స్మార్ట్ హైవే విధానాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇది మహారాష్ట్ర నుంచి హైదరాబాద్ వరకు మొత్తం 591 కిలోమీటర్లు ఉంటుంది. తెలంగాణ పరిధిలో 251 కిలోమీటర్లు ఉంది. ప్రస్తుతం ఇది టోల్–ఆపరేట్–ట్రాన్స్‌ఫర్ (టీవోటీ) విధానంలో ఉంది. ఈ మొత్తాన్ని డిజిటల్ హై వేగా మార్చనున్నారు. తాజాగా ఈ బాధ్యతలు దక్కించుకున్న ఓ సంస్థ.. పనులు కూడా ప్రారంభించింది.

## ఏకలవ్య భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి

**ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి:ఎమ్మెల్సీ కవిత**



కవాడిగూడ, జూలై 6: ఏకలవ్య భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్ మొదలుపెట్టిన ఏకలవ్య భవన నిర్మాణాన్ని పూర్తిచేయలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని విమర్శించారు. తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు, ఎరుకల ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ట్యాంక్‌బండ్‌పై ఉన్న కొమురంభీం విగ్రహం వద్ద ఏకలవ్య జయంతి ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్ర మానికి కవిత హాజరై ఏకలవ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. తెలంగాణ ఏర్పడిన తరువాత నాటి సీఎం కేసీఆర్ ఎరుకల కులస్థుల అభివృద్ధి కోసం ఎంపవర్మెంట్ స్కీంను ప్రవేశపెట్టారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాన్ని తుంగలో తొక్కిందన్నారు. తాను శాసనమండలిలో ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చలనం లేదని విమర్శించారు. 50వేల ఎరుకుల కుటుంబాలకు రూ.60కోట్ల మేర లబ్ధి చేకూర్చే పథకాన్ని మెరుగుపరిచి ప్రభుత్వం యధాతథంగా అమలు చేయాలన్నారు. రూ.500 కోట్లతో ఎరుకుల కార్పొరేషన్‌నూ ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు.

# బిహార్‌ను నేరాల రాజధానిగా మార్చేశారు..



న్యూఢిల్లీ: పాట్నాలో వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కా హత్యకు గురికావడంపై బిహార్ ప్రభుత్వాన్ని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ (%=ఘ్త్రబశ్రీ +ఖఅస్త్రఅ%) తీవ్రస్థాయిలో తప్పుపట్టారు. దేశంలో బిహార్‌ను నేరాల రాజధానిగా బీజేపీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మార్చారని రాహుల్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో నేరాలు సర్వసాధారణంగా మారిపోయాయని అన్నారు. ప్రజలను కాపాడుకోలేని ప్రభుత్వానికి ఓటు వేయద్దని విజ్ఞప్తి చేశారు. రాబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికలు కేవలం ప్రభుత్వాన్ని మార్చే ఎన్నికలే కాదని, బిహార్ ప్రభుత్వాన్ని కాపాడుకునే ఎన్నికలని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు. గోపాల్ ఖేమ్కా శుక్రవారం రాత్రి తన నివాసం వద్ద దారుణ హత్యకు గురయ్యారు. ఖేమ్కా కారు దిగుతుండగా బైక్‌పై వచ్చిన అగంతకుడు విచక్షణా రహితంగా కాల్పులు జరపడంతో ఖేమ్కా మృతి చెందారు. ఖేమ్కాకు మగధ్ ఆసుపత్రి సహా పలు పెట్రోల్ బంకులు ఉన్నాయి. ఆయన కుమారుడు ఒక భూమి తగాదాలో హాజీపూర్‌లో ఏడేళ్ల క్రితం హత్యకు గురయ్యాడు. అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో ఖేమ్కా హత్య రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపింది.దీనిపై రాహుల్ తీవ్ర విమర్శలు చేస్తూ.. వ్యాపారవేత్త హత్యతో బీజేపీ, నితీశ్ కుమార్ కలిసి బిహార్‌ను నేర రాజధానిగా మార్చినట్టు నిరూపణ అయిందన్నారు. లూటీలు, బుల్లెట్లు, హత్యల నీడలో బిహార్ బిక్కుబిక్కుమంటూ బతుకుతోందని విమర్శించారు. రాష్ట్రంలో నేరాలు సర్వసాధారణంగా మారాయని, ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. 'సోదర సోదరీమణులారా.. అన్యాయాన్ని ఇంకెతమాత్రం సహించకూడదు. ప్రజలను కాపాడలేని ప్రభుత్వం మీ పిల్లల భవిష్యత్తును పరిరక్షించలేదు. ప్రతి హత్య, లూటీ, బుల్లెట్ కూడా మార్పును ఆకాంక్షిస్తున్నాయి. ప్రగతి, నిర్భీతి జీవనానికి భరోసా ఇచ్చే సరికొత్త బిహార్‌ను రూపొందించేందుకు ఇదే తగిన తరుణం. ఇవి కేవలం ప్రభుత్వాన్ని మార్చే ఎన్నికలు కావు, బిహార్‌ను కాపాడుకునే ఎన్నికలు' అని రాహుల్ అన్నారు.

## 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



కొత్తగూడెం, హైదరాబాద్ జూలై 6 : రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదలకు 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయించామని, బఫర్ కింద మరో 1,500 ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. భద్రాద్రి జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం కొత్తగూడెం క్లబ్‌లో నియోజకవర్గానికి చెందిన 2,500 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందచేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ.. పేదరిక నిర్మూ లనే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లను ఎన్నికల్లో ప్రచా రానికి మాత్రమే వాడుకుని ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కాగా, రాష్ట్రంలోని ఉట్నూరు, భద్రాచలం, మన్ననూర్, ఏటూరునా గారం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ)ల పరిధిలోని 21 నియోజకవర్గాల్లో 13,266 చెంచు కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను కేటా యించామని మంత్రి పొంగులేటి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం తొలి విడతలో భాగంగా అచ్చంపేట నియోజకవర్గంలోని మన్న నూర్‌లో ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి చెంచులకు ఇళ్ల మంజూరు పత్రాలను అందించ నున్నట్టు ఆయన పేర్కొన్నారు.

# కుంగే బ్యారేజీలకు నీళ్లు ఎత్తిపోయాలా?



- ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు హరీశ్ యత్నం
- రైతులు బాగుంటే ఓర్వలేకపోతున్నారా? - రికార్డు స్థాయిలో వరి పంట సాగయింది
- ఇప్పటికైనా అబద్ధాలు మాట్లాడడం మానుకోవాలి: ఉత్తమ్‌కుమార్ రెడ్డి

**హైదరాబాద్, జూలై 6:** "అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలు ప్రమాదకరంగా ఉన్నాయని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎసఏ) హెచ్చరించింది. అయినా సరే, కన్నెపల్లి పంప్‌హౌజ్ నుంచి నీటిని ఎత్తిపోయాలని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు పదే పదే మాట్లాడుతున్నారు. దీని వెనుక ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్ర తప్ప రైతులకు మేలు చేసే ఉద్దేశం లేదు. కుంగే బ్యారేజీలకు నీళ్లు ఎత్తిపోయాలా?" అని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పానలనో రైతులు బాగుంటే ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. గతంలో మేడిగడ్డ బ్యారేజీ నుంచి అన్నారం, సుందిళ్ల, అక్కణ్నుంచి ఎల్లంపల్లికి లిఫ్ట్ చేసిన 160 టీఎంసీలలో దాదాపు 57 టీఎంసీల నీళ్లు మళ్లీ గేట్లు ఎత్తి సముద్రానికి పంపించి ప్రజాధనాన్ని గోదాట్లో పోసిన విషయం మరిచిపోయారా..? అని ప్రశ్నించారు.

## నేడు భారీ, రేపు అతి భారీ వర్షాలు



హైదరాబాద్, జూలై 6: రాష్ట్రంలో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సోమవారం అక్కడక్కడ ఈదురు గాలులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు పడతాయని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫా బాద్, మంచిర్యాల జిల్లాల్లో అక్కడక్కడ అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇక పెద్దపల్లి, భూపాలపల్లి, జగిత్యాల, నిజామాబాద్, కరీంన గర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఈ నెల 12 వరకు రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

# కెసిఆర్!...సెంటిమెంట్ పప్పులు ఉడకవు

**తెలంగాణ ఆస్తిత్వాన్ని తెలంగాణా సమాజం తనకు తాను రక్షించుకోవడం కోసం పడి లేసే తరంగంలా**

- ఇవాళ కాదు, రేపు కాదు, ఎప్పటికి దానికి ఉండే పొటెన్షియాలిటీ సహజంగానే ఉంటది
- అహంకారాన్ని,మాటల తో మూటలు పోగేసుకున్న దుష్ట బుద్ధిని, తెలంగాణ సమాజం హర్షించలేదన్న కటోర సత్యాన్ని టిఆర్ఎస్ గుర్తిస్తే బాగుంటుంది.
- సెంటిమెంట్ ని రగిలిస్తానంటే కెసిఆర్ అండ్ కొను తెలంగాణ సమాజం నమ్మదు- మళ్ళీ వద్దు బాబోయ్ అని వణికి పోతున్నారు.
- రేవంత్ రెడ్డిని తగ్గిస్తే కాంగ్రెస్
- నవ్వులపాలు అవ్వుద్ది, ఆయన హరహర మహాదేవ అనే శబ్దంతో వచ్చిన అభినవ కల్కి అవతారం,
- కాంగ్రెసొళ్ళతో కాంగ్రెస్ కు అధికారం రాలేదు, కెసిఆర్ పై వ్యతిరేకత,రేవంత్ రెడ్డి వ్యూహాత్మక రాజకీయ సంకల్పం, మడమ తిప్పని మాటకారి తనం తోనే కాంగ్రెస్ కు అధికారం ఒచ్చింది. - టిఆర్ఎస్ కు బీజేపీ టీడీపీ జనసేన కూటమి భయం పట్టింది..
- పిట్టపోరు పిట్టపోరు పిల్లి తీరుస్తుంది అన్నట్లు - కాంగ్రెస్ టిఆర్ఎస్ పంచాయతీని కూటమి తెలుస్తుందేమో! చూడాలి



**వి, అయోధ్య రామయ్య**
ఎడిటర్ :
వాస్తవమే గమ్యం!గమనం!!

"తెలంగాణలో మళ్లీ ఆంధ్ర వాళ్ళు పాగా వేస్తున్నారు, తిరిగి ఆంధ్ర పరిపాలన నమూ ననే తెలంగాణలో నడుస్తోంది, రండహో అంటూ చెట్టు ఎక్కి కెసిఆర్ అండ్ కో కాకి గోల చేసినా,ఇప్పుడు తెలంగాణ సమాజం నమ్మదు గాక నమ్మదు తెలంగాణ అస్తిత్వం దానికి ఉండే పొటెన్షియాలిటీ దానికి ఉంటుంది తిరిగి అది పునర్వ్యవస్థీకరణ చేసుకునే సహజలక్షణం దాని పునాదుల్లోనే ఉన్నది,దానికి సంబంధించి మాట్లాడే వాళ్ళు ఉంటారు వాళ్ళను తెలంగాణే సృష్టించుకుంటుంది. తెలంగాణ సెంటిమెంటును రాజకీయ దురుద్దేశంతో ఉపయోగించుకొని లబ్ధి పొందిన వారిలో కెసిఆర్ అండ్ కో మొదటి వారు కాదు చివరి వారు కాదు,ఇది పరంపర గా కొనసాగిన రాజకీయ దురుద్దేశ ప్రక్రియ గానే కొనగింది, ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో కేసీఆర్ ఒక మజిలీ మాత్రమే ఆయన ఓపాత్రగా ముగిసి, రక్తికట్టించి మరి అంతులేని వింత చప్పట్లతో తెలంగాణ రాజకీయ రంగస్థలం నుంచి దిగిపోయిన, తిరిగేసిన ఓపేజీ మాత్రమే".

5 లో..

వాస్తవమే గమ్యం!గమనం!!

## సొంత ఖర్చులతో కూడా కాలువ పూడికతీత

# పనులు ప్రారంభించిన టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు



**తొలి సమయం పెబ్బేర్**
పెబ్బేర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డ్ అంబేద్కర్ నగర్ కు చెందిన రైతుల పంట పొలాలకు నీరు ప్రవహించే ప్రధాన కాలువ పూర్తి గా శితిలావస్థ కు చేరిచెట్ల పొదలు, పిచ్చి మొక్కలు పెరిగి పొలాలకు నీళ్లు అందక ఇబ్బంది పడుతున్న రైతులు స్థానిక జిల్లా కాంగ్రెస్ నాయకులు గంధం రాజశేఖర్ దృష్టికి తీసుకు వెళ్ళగ తక్షణమే స్పందించిన నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆదేశాల మేరకుపెబ్బేరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్,తన సొంత ఖర్చులతో నేడు %జీజదీ% వాహనం తో కాలువ పూడిక తీత పనులను రైతులు కాంగ్రెస్ నాయకులతో వెళ్లి ప్రారంభించారు. ఎమ్మెల్యే గారికి దృష్టికి తీసుకువెళ్లి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేస్తామని రైతులకు భరోసా కల్పించారు.సమస్యకు సత్వర పరిష్కారం చూపినందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంధం సునీల్ కుమార్, మాజీ కౌన్సిలర్ అశ్విని సత్యనారాయణ మండల సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి మైనార్టీ నాయకులు షకీల్, వినయ్,యువ నాయకులు గంధం ఉత్తమ్ 1 వార్డు అధ్యక్షులు అడ్డాకుల రాజు 2వ వార్డ్ అధ్యక్షులు గణేష్, యువ నాయకులు కురుమూర్తి ముదిరాజ్, రైతులు గంధం మొగులన్న, జామపల్లి అయ్యన్న, జామపల్లి కురుమన్న ఫకీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇళ్ళు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జులై 6**
కొత్తగూడెం గుడి లేని ఊరు ఉంటుందేమో కానీ.. ఏ గూడానికి, ఏ తండాకు, ఏ మారుమూల గ్రామానికి వెళ్లినా ఇందిరమ్మ ఇల్లు మాత్రం ఉంటుందని, అది ఇందిరమ్మ ప్రభుత్వ గొప్పతనమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో సుజాత నగర్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లతో కలిసి పంపిణి చేశారు. అనంతరం లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురం వాగుపై కోటి రూపాయల వ్యయంతో హైలెవల్ బ్రిడ్జి, బంగారుచెలక చింతపెంటి గూడెం పారేటివాగుపై నాలుగు కోట్ల రూపాయల డీఎంఎఫ్టి నిధులతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతు గత పది సంవత్సరాలు పాలించిన నాయకులు 8 లక్షల 19 వేల కోట్ల అప్పులు చేశారని వాటికి వడ్డీలు కడుతూనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో కొన్ని అమలు చేశామని రాబోయే రోజుల్లో మిగిలిన పథకాలు అమలు చేస్తామన్నారు. అర్హులైన వారికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు సన్న వడ్లకు 500 బోనస్, రేషన్ కార్డుకు సన్నబియ్యం లాంటి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాన్నారు. కొద్దిరోజుల క్రితమే అర్హులైన రైతులందరీ ఖాతాల్లో ఎకరానికి రూ. 12వేల చొప్పున తొమ్మిది వేల కోట్ల రూపాయలు వేయడం జరిగిందన్న ఆయన ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, పెద్ద బాబు, కోనేరు చిన్ని, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, ట్రైని కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ విద్యా చందన, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగా



సీతారాములు, రైల్వే, టెలికాం, ఆర్టీఐ బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బోదాసు కనకరాజు, బాదర్ల జోషి, ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, మైనారిటీ జిల్లా కార్యదర్శి ఎండి గౌస్ పాషా, కాంగ్రెస్ నాయకులు బాలపాసి, తలుగు అనిల్, పరమేష్ యాదవ్, పోస్ట్ ఆఫీస్ వాసు , కేకే శ్రీను, సుజాతనగర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కున్సోత్ కిషన్, పూనెం శ్రీనివాస్, బండా వెంకటేశ్వర్లు, అఫ్సర్ ఖాన్, అయూబ్ ఖాన్, కూచిపూడి జగన్, ఐకి సత్యనారాయణ, మహిళ కాంగ్రెస్ నాయకురాళ్లు వాణిరెడ్డి, హైమావతి, జోగు రమాదేవి, యూత్ కాంగ్రెస్ నాయకులు గులాం మతిన్, కసనబోయిన రామ్మూర్తి, పాల సత్యనారాయణ రెడ్డి, సాయి, ప్రణయ్, మతిన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న జరుగు దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యాలి

## ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య - కార్మికుల కోసం పోరాడేది ఏఐటీయూసీ నే




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం జులై 6** సుజాతనగర్ మండలం కార్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ వర్కర్స్ అన్ని తక్షణమే రెగ్యులేషన్ చేయాలి అని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య డిమాండ్ చేశారు ఆదివారం మండల కేంద్రంలోని రజబ్ అలీ భవన్లో సుజాతనగర్ గ్రామపంచాయతీ వర్కర్స్ ఏఐటీ యూసీ మండల మహాసభ కూరపాటి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూఒక కార్మికుల కుటుంబం బతకాలంటే కనీస వేతనం 26,000 ఇవ్వాలిఇవ్వాళ మార్కెట్లో ఉన్న రేట్లు కనుగుణంగా కార్మికులు కూడా వేతనాలు పెంచాల్సిన అవసరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారుదేశానికి తోడ్పడుతున్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకూడదని ఆయన డిమాండ్ చేశారు ప్రజా రవాణా ప్రభుత్వ ఆధ్వర్యం లోనే ఉండాలి దేశానికి ఆర్థికంగా తోడ్పడుతున్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకూడదు ప్రైవేటు పరం చేయకూడదు ఎన్నో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను అమలుచేసినాలుగు లేబర్ కోళ్లను తక్షణమే రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు విద్య వైద్యం ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలి అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు పండించే పంటకి గిట్టుబాటు ధర ఇవ్వాలి అన్నారు పనికిహార పథకం కింద అదేవిధంగా గ్రామ పంచాయతీలు పనిచేసే కార్మికులకి ఈఎస్ఐ పీఎఫ్ పెన్షన్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి అని తెలిపారు గ్రామపంచా యతీలో పని చేస్తే కార్మికులకి చేతికి గ్లౌజులు కాళ్లకు బూట్లు ముక్కుకు మాస్కో సబ్బులు అందజే యాల్సిన బాధ్యతప్రభుత్వానిదే అన్నారుగ్రామ పంచాయతీ కార్యదర్శుల వర్కర్లు పనిచేసేటప్పుడు పర్యవేక్షణతో తగులు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు లేక ప్రైవేట్ పాఠశాల సాధిస్తున్న విద్యార్థులకు ఫీజు కట్టలేక యూనిఫామ్స్ బుక్స్ కొనలేక ఇల్లు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలను విడుదల చేయాలని కోరారు, అనంతరం గ్రామపంచాయతీ వర్కర్స్ నూతన కమిటీని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల రాములు, ఏఐటీయూసీ సుజాతనగర్ మండల అధ్యక్ష కార్యదర్శులు వీర్ల మల్లేష్, కుమారి హనుమంతరావు సిపిఐ మండల కార్యదర్శి దసురు, సహాయ కార్యదర్శి శ్రీను, రైతు సంఘం జిల్లా నాయకులు తాళ్లూరి ధర్మారావు,ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డు కేశవరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకల వెంకటేష్, మాజీ ఎంపీటీసీ గణేష్, ఏఐటీయూసీ ప్రజా సంఘాల నాయకులు సిపిఐనాయకులు గ్రామపంచాయతీ కార్మికులు మహాసభలో పాల్గొన్నారు

## బీరన్న స్వామి బోనాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన

# మంత్రి కొండా సురేఖ,నగర మేయర్ గుండు సుధారాణి

**తొలి సమయం వరంగల్ జూలై 6**
ఆదివారం వరంగల్ నగరంలోని 12 వ డివిజన్ దేశాయిపేట, 42 వ డివిజన్ లోని రంగశాయి పేట బీరన్న స్వామి బోనాల కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ నగర ప్రజలందరికీ బీరన్న బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, బీరన్న ఆశీస్సులు నగర ప్రజలందరి పై ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కావేటి కవిత గుండు చందన పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు..



## తొర్రురు పట్టణ అధ్యక్షుడు సోమా

# రాజశేఖర్ కుటుంబానికి పరామర్శ

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సి రాజేందర్ రెడ్డి



**తొలి సమయం తొర్రూరు జూలై 6**
తొర్రురు పట్టణ అధ్యక్షుడు సోమా రాజశేఖర్ కుటుంబానికి పరామర్శ తండ్రి సోమా సత్తయ్య ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందిన అనంతరం కోలుకొని ఇంటికి తిరిగి వచ్చిన సందర్భంలో, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సి రాజేందర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా వారు సత్తయ్య గారి ఆరోగ్యం గురించి తెలుసుకొని త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. వారితో పాటు ప్రజాప్రతినిధులు, పట్టణ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు కూడా పాల్గొన్నారు..

# బిజెపి సంస్థగత ఎన్నికల సమావేశం

### జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి




**తొలి సమయం పెద్దవంగర జూలై 6**
పెద్దవంగర మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి ఆధ్వర్యంలో నిర్వహించచన మండల సంఘటన పర్వ్-సంస్థగత నిర్మాణం 2025 సమావేశనికి ముఖ్య అతిథులుగా జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ విచ్చేసి మండల సంస్థ గహక్త నిర్వహణ కార్యక్రమం చేయడం జరిగింది కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి , బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ పి. శ్రీమాన్, మాజీ ఎంపిటిసి సభ్యురాలు సాయిని ఝాన్సీ, ఎం డి రహీం , తొర్రూరు అర్బన్, రాయపర్తి కొడకండ్ల మండలాల అధ్యక్షులు పైండ్ల రాజేష్ నూనె అనీల్ పులిగిల్ల ఉపేందర్ , జిల్లా నాయకులు నవీన్,తలారి సోమన్న,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి గణేష్,%ర్% మోర్చ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు ముద్రరబోయిన రాము, కొయ్యడీ ముఖేశ్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు జలగం ఆనంద్ ,పరికర యాకయ్య, జాటోత్ వెంకన్న,వీరిని మండల కమిటీ ప్రకటించడం జరిగింది %దీజీవీ% మండల అధ్యక్షుడు మెరుగు సందీప్ కుమార్,జిల్లా నాయకులు జాటోత్ శంకర్, బూత్ అధ్యక్షులు కిరణ్ కుమార్ , గణేష్,వీరస్వామి, రంజిత్,హరీష్,అన్వేష్, వెంకటనారాయణ, దాసు,కార్యకర్తలు వంశీ,సాయిరాం, వివేక్, సంతోష్ ,ప్రశాంత్ ,శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు

# కేతిరెడ్డి జనార్దన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన

## పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



**తొలి సమయం తొర్రూరు జూలై 6**
తొర్రురు పట్టణంలోని అభయస్ స్కూల్ కారస్పాండెంట్ కేతిరెడ్డి నరేష్ రెడ్డి తండ్రి కేతిరెడ్డి జనార్దన్ రెడ్డి ఈరోజు మృతిచెందిన విషాద వార్త తెలియగానే, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సి రాజేందర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు..ఈ సందర్భంలో వారు జనార్దన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, ఆయన కుటుంబానికి మద్దతుగా నిలుస్తామని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగడసానుభూతిని తెలిపారు వారితో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు..

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడమే మా ప్రభుత్వ ధ్యేయం

- అర్హుల ఎంపికలో పారదర్శకత ఉండాలని అధికారులను కోరిన ఎమ్మెల్యే
- పట్టణంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ

**తొలి సమయం వరంగల్ జూలై 6**
నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలనేది ప్రజా ప్రభుత్వ సంకల్పం అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు ఆదివారం రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 52 వ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీ (రాం నగర్)ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ (ముగ్గు పోసి)చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొత్తం నియోజ కవర్గ వ్యాప్తంగా 3500 ఇళ్లు మంజూరు చేయగా ఇంకా అర్హులు ఉంటే మరిన్ని ఇళ్లను తీసుకువస్తానని తెలిపారు.అర్హుల ఎంపికలో అధికారులు పారదర్శకత పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా ఎంపిక చేయాలని కోరారు.పూర్తి స్థాయి పట్టణ ప్రాంతంగా ఉన్న వరంగల్ నియోజవర్గంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జాప్యంగా ఉందని అధికారులు మరింత వేగవంతం చేయాలని కోరారు.అర్హత ఉండి ఇందిరమ్మ ఇళ్ల విషయంలో దళారులని నమ్మవద్దని సూచించారు పసలేని ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వం చేస్తున్న పనులకు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని విద్యారంగంలో వరంగల్ పశ్చిమ నియోజ కవర్గంలో నూతన విద్యావిధానం అమల్లోకి తీసుకురావాలని 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేస్తే వ్యతిరేకిస్తున్న నేతలకు ప్రజలు బుద్ధి చెప్తారని ఎమ్మెల్యే కోరారు.దశాబ్ద కాలంగా అభివృద్ధి నోచుకొని నియోజవకర్గంలో ఒక్కొక్కటిగా అన్నిరంగాల్లో అభివృద్ధి జరుగు తుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా మహిళా



కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి,బంక సంపత్ యాదవ్ నాయకులు సుగుణాకర్ రెడ్డి,బాలు నాయక్, రాములు,దేవేందర్ రెడ్డి,మోహన్ నాయక్,వీరు ,సాయి మరియు కాలనీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్టేట్ లెవల్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఘనంగా ప్రారంభం



**తొలి సమయం వరంగల్ జూలై 6**
ఈరోజు హనుమకొండలోని జవహర్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియ న్‌షిప్ పోటీలు ఘనంగా ప్రారంభమ య్యాయి.ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించి, క్రీడల పోటీలను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ “దేశానికి వెన్నుముక నేటి క్రీడాకారులు” అన్నారు. క్రీడా రంగంలో అభివృద్ధి సాధించాలంటే క్రీడాస్ఫూర్తి అత్యవసరం, ఓటమికి భయపడ కుండా ధైర్యంగా ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచిం చారు .రాష్ట్రంలో క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు, శిక్షణ కేంద్రాలు, కోచింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రథమ ప్రాధాన్యతనిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం భారీ నిధులు కేటాయించిందని తెలిపారు. టాలెంట్ ఉన్న ప్రతి విద్యార్థికి %–% గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్నత స్థాయి వేదికలను అందించాలనే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు.“క్రీడల్లో విజయం సాధించాలంటే దృఢ సంకల్పం, శ్రమ, క్రమశిక్షణ అవసరం. విజయం లభించకపోయినా పాఠం నేర్చుకుని ముందుకు సాగాలి. మీరు ఆడే ప్రతి మెట్టు, మీరు పెట్టే ప్రతి అడుగు %–% రాష్ట్రానికి, దేశానికి గౌరవం తీసుకురావాలి” అని అభిప్రాయపడ్డారు. అనంతరం ఎంపికైన క్రీడాకారులను, కోచ్‌లను వేదికపై అభినందించి, గుర్తింపుగా జ్ఞాపికలు బహూకరించారు.

## పుచ్చకాయల వీరభద్రం కుటుంబంను పరామర్శించిన మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య

**తొలిసమయం, ఇల్లందు.జులై, 06.**
కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామానికి చెందిన టిపిసిసి మెంబర్, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్, పుచ్చకాయల వీరనారాయణ యాదవ్ ల మాతృ మూర్తి అచ్చమ్మ గారు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య డిసిసిబి డైరెక్టర్లు మేకల మల్లిబాబు యాదవ్, బొర్రా రాజశేఖర్ అచ్చమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబమును పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రత్యక్ష దైవమైన జన్మనిచ్చిన తల్లి మరణం ప్రతి బిడ్డకు ఆశనిపాతం లాంటిదని, అమ్మ మనకు పంచిన ప్రేమను గుర్తు చేసుకుంటూ జీవితంలో సాగిపోవాల్సిందిగా పొంగులేటి సూచించారు. తదనంతరం కొత్త లింగాల సెంటర్ లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విట్ట శ్రీను శాలువా కప్పి బొకే ఇచ్చి సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నాడు. పొంగులేటి రాకడ తెలిసిన అభిమానులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గింజల నర్సిరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, ధనియాకుల హనుమంతరావు జగన్నాథ రెడ్డి, గోపిరెడ్డి, మాలోత్ సరిరాం, రాయల లక్ష్మయ్య, పుచ్చకాయల



సత్యనారాయణ, మద్దిని నరసింహారావు, సత్తి వీరబాబు బొడ్డు లక్ష్మీనారాయణ, భూక్య నాగేంద్రబాబు గుగులోత్ రవి, సుశీల, జరుపల లక్ష్మణ్, చింటూ, రామకృష్ణ, సుమన్, మోహన్, , భానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, తోటకూరి శివయ్య, శీలం పుల్లయ్య,

## ఘనంగా భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ 124వ జయంతి



**తొలిసమయం,ఇల్లందు.జులై,06.**
ఇల్లందు మండలం నందు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు భట్టు రమేష్ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ 124వ జయంతి ని పురస్కరించుకొని ఇల్లందు ఏరియా హాస్పిటల్ నందు రోగులకు పండ్లు మరియు బ్రేడ్ ప్యాకెట్లను అందించడం జరిగింది. మండల పరిధిలోని వివిధ బూత్ ల నందు మొక్కలను నాటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు మండల అధ్యక్షులు భట్టు రమేష్ మాట్లాడుతూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడు. 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ, హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడు. హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ, జనసంఘ్‌ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందినాడు. ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగం ఉండాలని జమ్మూ కాశ్మీర్ కు స్వయం ప్రతపత్తి ని కల్పించే 370 ఆర్టికల్ కు వ్యతిరేకంగా పోరాడి తన ప్రాణాలని అర్పించిన భరత మాత ముద్దు బిడ్డ డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో డా.పసుమర్తి సాయి చరిష్మా , రాష్ట్ర యువమోర్చ కార్యవర్గ సభ్యులు సేనాపతి మురళి కృష్ణ, శ్రీకాంత్, పవన్, రజత్, వీరన్న, సందీప్, సతీష్, కళ్యాణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## వరంగల్ ఎల్బీనగర్ మోమిన్ పురాలో మొహరం వేడుకలు

### సందర్భంగా పీరీల వద్ద ప్రార్థనలో పాల్గొన్న మంత్రి కొండా, సురేఖ నగర మేయర్ గుండు సుధారాణి



**తొలి సమయం వరంగల్ జూలై 6**
కొండ సురేగా మాట్లాడుతూ ముస్లిం క్యాలెండర్ ప్రకారం ఈ మొహరం నెల ముస్లింలకు నూతన సంవత్సరం మొదలవుతుంది.ఈ పండుగ గొప్ప చరిత్రకు నిదర్శనం మహమ్మద్ ప్రవక్త మనవడైన ఇమామ్ హుస్సేన్ ధర్మం కోసం న్యాయం కోసం విముక్తి కోసం జరిగే పోరాటంలో తన ప్రాణాన్ని విడిచారుఈ సందర్భంగా ముస్లిం మతస్తులు మొహారం మాసంలో దుఃఖాన్ని బాధను స్మరించుకుంటారు.ఈ మాసంలో ముస్లింలందరూ 7,8,9,10, రోజులలో ఇమామ్ హుసైన్ మరణాన్ని స్మరించుకుంటు బాధలో ఉపవాసం ఉంటారు.వరంగల్ తూర్పు లో ముస్లింలు ఎక్కువ శాతం ఉంటారు కాబట్టి ఈ పండుగ ఇక్కడ ఘనంగా నిర్వహించడం జరుగుతుందిమొహరం పండుగ సందర్భంగా పీరీలను తిలకించడానికి కుల మతాలకు అతీతంగా అన్ని మతాల వారు కలిసి ప్రార్థనలు చేసుకుంటారు

## బీరన్నా బోనాల పండగలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు

**తొలి సమయం వరంగల్ జూలై 6**



వరంగల్ తూర్పు నియోజకవర్గం లో ఉర్సు, కరీమాబాద్, రంగశాయిపేట్ లో బీరన్నా బోనాల పండగలో పాల్గొని కురుమ కులస్తులకు, నగర ప్రజలకు బీరన్న బోనాల పండుగ, తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేసిన వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.అనంతరం బిజెపి నాయకుల తో కలిసి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.

## నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్

**తొలి సమయం, ఇల్లందు.జూలై,06**



భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ మహిళా నాయకురాలు కమండ్ల భవాని సోదరుడు వెంకన్న అనారోగ్యంతో మృతి చెందగా, ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జ్ హరిప్రియ నాయక్ ఇల్లందు పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి వెంకన్న మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి భవాని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించి వారికి మనోధైర్యాన్ని అందించారునివాళి అర్పించిన వారిలో ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు ,ఇల్లందు ఉపాధ్యక్షులు అబ్దుల్ నబి, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షురాలు కడగండ్ల నారాయణమ్మ , బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా విభాగం సత్తాల హరికృష్ణ, ఎస్.కె చాంద్ పాషా,యూత్ విభాగం, నెమలి నిఖిల్, లలిత్ పాసి, బజారు సత్యనారాయణ, మీరజ్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి మహారాజ్ సేవా సంఘం ఔదర్యం

### శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో మెగా క్యాంప్ ఏర్పాటు

### ప్రారంభించిన జిల్లా జడ్జి వసంత్ పాటిల్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 6**
నిరుపేదల కోసమే ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాధ్యులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కూలీ లైన్ పోషమ్మ టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్నిజిల్లా జడ్జి వసంత్ పాటిల్ ప్రారంభించగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యి కంటి లోపాలను పరీక్షించుకున్నారు.. దాదాపు 378 మంది ప్రజలు %ూ% చూపించుకోగా అందులో 52 మంది ప్రజలు కంటి ఆపరేషన్ కు ఎంపిక అయ్యారు.. వారికి ఆపరేషన్ నిమిత్తం హైదరాబాదులోని శంకర కంటి హాస్పటల్ కు పంపడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘ నిర్వాహకులను కొనియాడుతూ నిండు మనసుతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతు నిరుపేదలకు ఇలాంటి క్యాంపుల ద్వారా ఉచిత వైద్యం అందించడం తమ బాధ్యత అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవ సంఘంరేఖ రాజశేఖర్, పెద్దిరెడ్డి గోపి,గునిగంటి చందర్, నమ్మి జగదీష్,ఏమునూరి శివ,సుంకు కనకరాజు, తెలంగాణ సురేష్, అత్తులూరి అరుణ్, వనమాల సుదర్శన్, నారాయణ సింగ్ ఠాకూర్ , దామర్ల కరుణాకర్, ఈర్ల శ్యామ్, కుసుమ నవీన్, కపిల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి రోజున పొరపాటున కూడా అస్సలు చేయకూడని పనులు ఇవే..!



**ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**

హిందూ ధర్మంలో దేవశయన ఏకాదశికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈసారి దేవశయని ఏకాదశి 6 జూలై 2025 ఆదివారం వచ్చింది.దేవశయన ఏకాదశి రోజున ఉపవాసం ఉండటం ఆధ్యాత్మికంగా, ఆరోగ్యపరంగా మంచిది. వాటిలో తొలి ఏకాదశికి ప్రత్యేక స్థానం ఉంది. ప్రతి సంవత్సరం ఆషాఢ శుద్ధి ఏకాదశిని తొలి ఏకాదశిగా భావిస్తారు. ఈ ఏడాది 2025లో తొలి ఏకాదశి జులై 6వ తేదీ ఆదివారం రోజు వస్తోంది.ఈ పర్వదినంతో పాటు చాతుర్మాస్య వ్రతం కూడా ఆ రోజు నుంచే మొదలౌతుంది. ఇది నాలుగు నెలల పాటు కొనసాగుతుంది.ఈ నాలుగు నెలల్లో శ్రీ మహావిష్ణువు యోగనిద్రలో ఉంటారని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ఇది భక్తులందరికీ ఆధ్యాత్మికంగా అత్యంత శుభకార్యాల సమయంగా పరిగణిస్తారు.తొలి ఏకాదశి రోజున ఉపవాసం చేయడం ద్వారా పుణ్యం లభించడమే కాకుండా, పాపాలు కూడా తొలగిపోతాయని పురాణాలు చెబుతున్నాయి.ఈ రోజున సాధ్యమైనంత వరకూ నిరాహారంగా ఉపవాసం చేయాలి.ఉపవాసం చేయడం కష్టంగా ఉంటే, పాలు, పండ్లు తీసుకోవచ్చు. కానీ అన్నం, ఉప్పు, ధాన్య పదార్థాలను నివారించాలి.ఈ రోజున మద్యపానం, మాంసాహారం పూర్తిగా దూరం పెట్టాలి.ఈ పవిత్ర రోజున కొన్ని పనులు చేయడం దోషకారకంగా భావిస్తారు. ముఖ్యంగా..తులసి దళాలను తీయకూ డదు తులసి దేవీ శ్రీమహావిష్ణువుకు ప్రియమైన దిగా భావిస్తారు. ఏకాదశి రోజున ఆమె విశ్రాంతి తీసుకుంటుందనేది విశ్వాసం, కాబట్టి ఈ రోజు తులసి దళాలను పూజలో ఉపయోగించరాదు. చీపుర్లను ఇంటి బయట పడేయకూడదు ఇది సంపద వెలుపలికి వెళ్లే సంకేతంగా భావిస్తారు.గోర్లు కత్తిరించకూడదు, కటింగ్, షేవింగ్ వంటివి చేయరాదుఇవి అశుభ ఫలి తాలను ఇస్తాయని నమ్మకం.పగటిపూట నిద్రపో కూడదు ఈరోజు ధ్యానంలో గడపాలి. నిద్రపోవడం పుణ్య ఫలాన్ని తగ్గిస్తుంది. ఇతరులపై నిందలు వేయడం, కోపంగా మాట్లాడటం, గొడవలు చేయడం వంటివి నివారించాలి. వీటివల్ల మన చుట్టూ ఉన్న పాజిటివ్ ఎనర్జీ తగ్గుతుందని భావిస్తారు.ఈ రోజు విష్ణు సహస్రనామ పారాయణం, శ్రీ సత్యనారాయణ వ్రతం, విష్ణు అష్టోత్తర శతనామావళి పఠనం చేయడం వల్ల మన ఇంటికి శుభం కలుగుతుంది. వీలుంటే ఆలయంలో లేదా ఇంట్లో శ్రీ మహావిష్ణువుకు పూజలు చేయాలి. పసుపు, కుంకుమ, తులసి, నైవేద్యం సమర్పిస్తూ భక్తిశ్రద్ధలతో ప్రార్థించాలి.ఫైనల్ గాతొలి ఏకాదశి అంటే కేవలం ఉపవాసం మాత్రమే కాదు, అది మన ఆత్మను శుద్ధి చేసుకునే ఒక అవకాశంగా భావించాలి.శరీరానికి విశ్రాంతి, మనసుకు ప్రశాంతత కలిగించే ఈ పవిత్ర దినాన్ని శ్రద్ధతో జరుపుకుంటే, మన జీవితంలో శాంతి, సమృద్ధి నెలకొంటాయి. ఈ ఏకాదశిని ఆధ్యాత్మిక పునరుజ్జీవన దినంగా భావించి, మనల్ని మనం రీచార్జ్ చేసుకోగలిగితే, అదే నిజమైన పూజ అని చెప్పొచ్చు.

## పార్టీ ఆఫీస్‌కి రారు, ఏ కార్యక్రమానికి హాజరవరు..!

### ఆ నలుగురు పెద్ద మనుషులు ఎక్కడ? కారులోనే ఉన్నారా?

**ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**




హైదరాబాద్/ : ఆ పార్టీ ఎంపీలు తెలంగాణ భవన్‌కు రావడం లేదు. పోనీ ఢిల్లీలో రాజ్యసభకు వెళ్తున్నారా అంటే అదీ లేదు. అవును.. గులాబీ పార్టీలో ఉన్నదే నలుగురు ఎంపీలు. వాళ్లు కూడా రాజ్యసభ సభ్యులు. కానీ సదరు ఎంపీలు రాజ్యసభ నుంచి మొదలు తెలంగాణ భవన్ వరకు ఎక్కడా కనిపించడం లేదని అంటున్నాయి బీఆర్ఎస్ వర్గాలు. పార్టీ ఆఫీస్ వైపు కన్నెత్తి చూడటం లేదట. ఏ కార్యక్రమానికి ఆ ఎంపీలు హాజరవ్వట్లేదట. అందుకే సదరు ఎంపీలు ఎక్కడా అన్న చర్చ జరుగుతోంది. ఇంతకు ఎవరా ఎంపీలు? ఏంటా కథ?తెలంగాణలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్‌లో ఉన్నదే నలుగురు ఎంపీలు. వాళ్లు కూడా రాజ్యసభ సభ్యులే. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటును కూడా గెల్వలేదు. దీంతో గులాబీ పార్టీలో ఉన్నది కేవలం రాజ్యసభ సభ్యులే ఉన్నారు. కేఆర్ సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి, దామోదర్ రావులు బీఆర్ఎస్‌కు చెందిన రాజ్యసభ కు చెందిన ఎంపీలు.

**బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వైపు కన్నెత్తి చూడటం లేదట..!**

ఈ నలుగురు పార్టీకి అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారట. అందులో మరీ ముఖ్యంగా ముగ్గురు ఎంపీలైతే ఎక్కడా కనిపించడం లేదన్న చర్చ పార్టీలో జరుగుతోంది. బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లో యాక్టీవ్‌గా పాల్గొనడం లేదంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వైపు కూడా కన్నెత్తి చూడటం లేదని పార్టీ వర్గాలే గుసగుసలు పెట్టుకుంటున్నాయి. అడపాదడపా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నా..మిగతా ముగ్గురు ఎంపీలు పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు, కేఆర్ సురేశ్ రెడ్డిలు ఎక్కడా కనిపించని పరిస్థితి.అధికార కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్‌పై విమర్శలు చేసినా, పార్టీ అధినేత కేసీఆర్‌పై ఆరోపణలు, విమర్శలు గుప్పించినా ఈ నలుగురిలో ముగ్గురు ఎంపీలు సైలెంట్‌గానే ఉంటున్నారట. పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా ఈ ఎంపీలు యాక్టీవ్‌గా పాల్గొనడం లేదంటున్నారు. తెలంగాణ భవన్‌లో కనీసం మీడియా సమావేశం కూడా పెట్టడం లేదని చెబుతున్నారు. ఈ నలుగురిలో పార్థసారథి రెడ్డి, కేఆర్ సురేష్ రెడ్డి, దామోదర్ రావు అయితే అసలే కనిపించడం లేదట.

## భవన నిర్మాణ కార్మికులు హక్కులకోసం సంఘటితంగా ఉద్యమించాలి

### ఎం.రామకృష్ణ



**తొలిసమయం, ఇల్లందు.జులై,,06.** తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం(ఐ ఎఫ్ టి యు)రాష్ట్ర మహాసభ ఈరోజు ఇల్లందులో బి.రాంసింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ముఖ్య వక్తగా ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులుగా భవన నిర్మాణ కార్మికులు ఈ దేశంలో కోట్ల సంఖ్యలో పని చేస్తున్నారు. నిత్యం ప్రమాదకర ప్రదేశాలలో భాహుల అంతస్థుల భవనాలలో పని చేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి భద్రత లేకుండా ఉన్నాయని ఆయన అన్నారు భవన నిర్మాణ కార్మికులకు సమగ్ర చట్టం చేశామని ప్రగల్భాలు పలుకుతున్న పాలకులు కార్మికులకు ఎలాంటి న్యాయం సమకూర్చకుండా హక్కులకు భగం కలిగించే విధంగా వ్యవహరిస్తుందన్నారు. దేశంలో44కోట్లకు పైగా సంఘటిత, అసంఘటిత రంగంలో కార్మికులు పనిచేస్తున్నారని, వారికి అంతంత మాత్రంగా ఉన్న హక్కులను కాలరాచే విధంగా 44 కార్మిక చట్టాలను సవరణ చేసి కార్పొరేట్ శక్తులకు,బడావ్యాపారస్తులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తూ కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. కంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను దేశ కార్మిక వర్గం సంఘటితంగా ఉద్యమించి ఎండగట్టాలని,ఈ ఉద్యమంలో భవన నిర్మాణ కార్మికులు ముందుబాగాన నిలబడాలని రామకృష్ణ అన్నారు.ఇంకా ఈకార్యక్రమంలో సి పి ఐ(ఎం ఎల్) న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బాణోతు ఊక్లా,భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యూ)రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కె. మదార్ పాల్గొని మాట్లాడారు ఇంకా ఈకార్యక్రమంలో కె .భాస్కర్ రెడ్డి. రాంచద్రు, సురేష్,రంగబాబు,పోలూరి శ్రీనివాస్ ,శివ, సట్ల యాకయ్య ,కుమారి, చంటి,బలరాం, బండపల్లి వెంకటేశ్వర్లు తదతరులు పాల్గొన్నారు.

## జులై 13 న ఆదివారం ఉ.5గం.ఇల్లందు డిపో నుండి డీలక్స్ బస్సులియాదగిరి గుట్ట పుణ్యక్షేత్ర దర్శిని

**తొలి సమయం, ఇల్లందు.జులై, 06.** దర్శన భాగ్యము చేతనే సకల పాపములను హరించే పరమ పవిత్రమైన యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి మరియు స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామి వారి క్షేత్రమునకు జూలై 13న ఆదివారం ఉదయం ఐదు గంటలకు ఇల్లందు డిపో నుండి డీలక్స్ బస్సు ఇల్లందు బస్టాండ్ నుండి బయలుదేరి మహబూ బాబాద్, తొర్రూరు, జనగాం మీదుగా యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ని దర్శనం చేసుకుని , స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుని తిరిగి రాత్రి 10 గంటలకు ఇల్లందు చేరుకుంటారు . పెద్దలకు చార్జి.. రూ 840,పిల్లలకు చార్జి రూ 440. ఆన్లైన్ రిజర్వేషన్ కొరకు లి%ు+టా=ుజదీఖూ.×చీ% సర్వీస్ నెంబర్ 84444... భక్తులందరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మనవి.మరిన్ని




వివరాలకు సంప్రదించగలరు. వేమూరి. నాగరాజువిలేజ్ బస్ ఆఫీసర్, ఇల్లందు. ౦919866159829లి సునీత ఇంచార్జి ఇల్లందు డిపో 9346728893

## పలువురి దశ దిన కార్యలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు హాజరు



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 06.** ఇల్లందు మండలం సుభాష్ నగర్ గ్రామ పంచాయితి కి చెందిన డీప్యూటి ఈఈ హుసింగ్ బోర్డ్ జిగట వెంకటేశ్వర్లు గత కొద్ధి రోజుల క్రితం మరణించగా ఈరోజు వారి దశదిన కార్యంకు హజరై,నివాళులర్పించి,సి.ఎస్.పి.బస్తీ గ్రామ పంచాయితి కి చెందిన కుంజా శ్రీను కొద్ధి రోజుల క్రితం మరణించగా ఈరోజు వారి దశ దిన కార్యంకు హజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు గౌరవ శ్రీ కోరం కనకయ్య వారి వెంట పాల్గోన్న ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు వారి వెంట ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాము,ఇల్లందు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉఫాధ్యక్షులు ఈసం లక్ష్మణ్,సొసైటి డైరెక్టర్ కునుసోత్ రాము,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అరెం కిరణ్,మాజీ ఎంపిటిసి క్రిష్ణ ప్రసాద్,తిలక్ నగర్ మాజీ సర్పంచ్ ధనసరి స్రవంతి రాజు,నాయకులు దండుగుల శీవ,ఆనంద్,భుక్యా శంకర్ తదితరుల ఉన్నారు

## జై సేవాలాల్ సేన - జై తెలంగాణ

**వాంకుడోత్ రమేష్ పవర్ నాయక్.**

**తొలి సమయం, ఇల్లందు.జూలై, 06.** సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులను రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అక్రమ అరెస్టు చేయడానికి సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం కాంగ్రెస్ పార్టీ కీలక నేత రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ గారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో సుమారు 40 లక్షల జనాభా కలిగిన బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలని ఆత్మగౌరవ పోరాటం చేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాలాల్ సేన సైనికులకు ఈరోజు ప్రభుత్వ ముందస్తు అరెస్టు చేయడమంటే బంజారాలకు రాజకీయంగా అణిచివేయడమేనని స్పష్టంగా అర్థం అవుతుంది.మంత్రి పదవి ఇచ్చి బంజారాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోకుండా సామాజిక ఉద్యమకారులను అరెస్టులు చేరడం బాధాకరం ఇలాంటి అక్రమ అరెస్టులతో మా ఉద్యమాన్ని ఆపలేరని. బంజారాలకు మంత్రి పదవి వచ్చేవరకు మా ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రమేష్ పవర్ నాయక్ ఇల్లందు మండల అధ్యక్షుడు, ఇస్లావత్ సతీష్ నాయక్ మండల అధ్యక్షులు, భూక్య శంకర్ నాయక్ రైతు సేన అధ్యక్షులు, బానోత్ రమేష్ నాయక్ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.



TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# కెసిఆర్!...సెంటిమెంట్ పప్పులు ఉడకవు

## తెలంగాణ ఆస్తిత్వాన్ని తెలంగాణా సమాజం తనకు తాను రక్షించుకోవడం కోసం పడి లేసే తరంగంలా

- ఇవాళ కాదు, రేపు కాదు, ఎప్పటికి దానికి ఉండే పాటెన్షియాలిటీ సహజంగానే ఉంటది
- అహంకారాన్నిమాటల తో మూటలు పోగేసుకున్న దుష్ట బుద్దిని, తెలంగాణ సమాజం హర్షించలేదన్న కటోర సత్యాన్ని టిఆర్ఎస్ గుర్తిస్తే బాగుంటుంది.
- సెంటిమెంట్ ని రగిలిస్తానంటే కెసిఆర్ అండ్ కొను తెలంగాణ సమాజం నమ్మదు- మళ్ళీ వద్దు బాబోయ్ అని వణికి పోతున్నారు.
- రేవంత్ రెడ్డిని తగ్గిస్తే కాంగ్రెస్
- నవ్వులపాలు అవ్వుద్ది, ఆయన హరహర మహాదేవ అనే శబ్దంతో వచ్చిన అభినవ కల్కి అవతారం,
- కాంగ్రెసొళ్ళతో కాంగ్రెస్ కు అధికారం రాలేదు, కెసిఆర్ పై వ్యతిరేకత,రేవంత్ రెడ్డి వ్యూహాత్మక రాజకీయ సంకల్పం, మడమ తిప్పని మాటకారి తనం తోనే కాంగ్రెస్ కు అధికారం ఒచ్చింది.
- టిఆర్ఎస్ కు బీజేపీ టీడీపీ జనసేన కూటమి భయం పట్టింది..
- పిట్టపోరు పిట్టపోరు పిల్లి తీరుస్తుంది అన్నట్లు
- కాంగ్రెస్ టిఆర్ఎస్ పంచాయతీని కూటమి తెలుస్తుందేమో! చూడాలి

**"తెలంగాణలో మళ్లీ ఆంధ్ర వాళ్ళు పాగా వేస్తున్నారు, తిరిగి ఆంధ్ర పరిపాలన నమూ ననే తెలంగాణలో నడుస్తోంది, రండహెూ అంటూ చెట్టు ఎక్కి కెసిఆర్ అండ్ కో కాకి గోల చేసినా,ఇప్పుడు తెలంగాణ సమాజం నమ్మదు గాక నమ్మదు తెలంగాణ అస్తిత్వం దానికి ఉండే పాటెన్షియాలిటీ దానికి ఉంటుంది తిరిగి అది పునర్వ్యవస్థీకరణ చేసుకునే సహజలక్షణం దాని పునాదుల్లోనే ఉన్నది,దానికి సంబందించి మాట్లాడే వాళ్ళు ఉంటారు వాళ్ళను తెలంగానే సృష్టించుకుంటుంది. తెలంగాణ సెంటిమెంటును రాజకీయ దురుద్దేశంతో ఉపయోగించుకొని లబ్ది పొందిన వారిలో కెసిఆర్ అండ్ కో మొదటి వారు కాదు చివరి వారు కాదు,ఇది పరంపర గా కొనసాగిన రాజకీయ దురుద్దేశ ప్రక్రియ గానే కొనగింది, ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో కేసీఆర్ ఒక మజిలీ మాత్రమే ఆయన ఓపాత్రగా ముగిసి, రక్తికట్టించి మరి అంతులేని వింత చప్పట్లతో తెలంగాణ రాజకీయ రంగస్థలం నుంచి దిగిపోయిన, తిరిగేసిన ఓపేజీ మాత్రమే".**

### వాస్తవమే గమ్యం!గమనం!!

తెలంగాణ కెసిఆర్ కు ఓ అవకాశం ఇచ్చింది,కాని దురుద్దేశ్యానికి పాల్పడ్డారు. అపవాదు కూడా మూట గట్టుకున్నారు, అవకాశం ముఖ్య మంత్రిగానే కాకుండా రాజకీయ దాహంతో కుటుంబాన్ని ఆర్థికంగా, రాజకియంగా భలోపేతం చేసారు, అవధులు లేని అత్యాషతో మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులను మంచినీళ్ల ప్రాయంగా అనుభవించారు, సెంటిమెంట్ ముసుగులో కెసిఆర్ అండ్ కో అహంకార పోకడలు, అంతులేని దోపిడీ, నిరంకుశ టక్కు టమారా, గజకర్ణ గోకర్ణ మసి బూసి మారేడు కాయ తత్వాన్ని తెలంగాణ సమాజం నిషితంగా సహనంతో పాటికి పదిసార్లు గమనించి పక్కన పెట్టింది అనే కఠోర సత్యాన్ని నిరాకరించకుండా, గ్రహించాలి, అని తెలంగాణ సమాజం కోరుకుంటోంది. బ విష్యత్ తెలంగాణ పరిణామ రాజకీయాల్లో గుణాత్మక మార్పులో పానకం లో పుడకగా మిగులోద్దు...

### "తెలంగాణా ఆత్మ ఉత్తరతెలంగాణలో సెంటిమెంట్ పప్పులు ఉడుక లేదేందుకు."

కరీంనగర్ నగర్, ఆదిలాబాద్ నిజామాబాద్ వరంగల్,జిల్లాలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి వెన్ను దన్ను, అనేక పోరాట యోధులకు పురిటి గడ్డ. రాష్ట్ర సాధన ఉద్యమంలో పోరాట సాంస్కృతిక దీపాలను వెలిగించిందే ఉత్తరతెలంగాణ, వామపక్ష నక్సలైట్ ఉద్యమానికి ఒకప్పుడు పెట్టిన కోట, అక్కడ తెలంగాణాకు సమైక్యంధ్ర ప్రమాదాన్ని పసిగట్టలేనంత రాజకీయశూన్యం లేదు.వాళ్లకు లేని ఆరాటం కెసిఆర్ కు ఉంటే ఒప్పుకోరు అక్కడ సెంటిమెంట్ పప్పులు ఉడకలేదు గాక బిఆర్యెస్ ను రాజకీయ శూన్యం లోకి నెట్టింది,హైదరాబాద్ పరిసర సెటిలర్స్ అందరు బి ఆర్ యెస్ ను కాపాడారు, టీడీపీ సానుభూతి పరులు మొత్తం గా కాంగ్రెస్ ను గెలిపించు కున్నారు, వాళ్ళను శత్రువులుగా బావిస్తున్నావు, ఎన్నికల ముందు చంద్రబాబు ను బూతద్దం లో శత్రువుగా చూపెట్టడం పరిపాటిగా పెట్టుకోవడం ప్రస్తుతం తెలంగాణ సమాజానికి రుచించడం లేదు, కెసిఆర్ కుటుంబం బాధలే తెలంగాణ బాధలు గా తెలంగాణ సమాజం బావించాలి అని పద్దతిలో కాకిగోల చెయ్యడాన్ని తెలంగాణా సింక్ కాలేకపోతోంది గత కెసిఆర్ అవినీతి అపవాదు పాలనకు సంబందించిన విచారణ లో సిట్, ఘోష్ కమిషన్, ఏసీబీ వాటిపని చేస్తున్నాయి, 2018 లో సెంటిమెంట్ రగిలించి రాజకీయ ప్రయోజనం పొందారు, పురుగో బూసి తిని పుట్టలో పండకుండ జాతీయ పార్టీ పేరున తెలంగాణ పేగుబందాన్ని తృణ ప్రాయం చేసి టిఆర్ఎస్ గా నామకరణం చేసి రాజకీయంగా పాతాళానికి చేరుకున్నారు, ఫక్తు రాజకీయాల అన్నారు కనుక, గత పార్లమెంటులో ఒక్క సీటు కూడా గెలవలేదు, తిరిగి ఇప్పుడు తెలంగాణ సెంటిమెంటు తో పొయ్యిలో ఉప్పేసి నట్లు మాట్లాడితే జనం నమ్మరు గాక నమ్మరు కెసిఆర్ అండ్ కో బాధ అంతా కూటమి మాత్రమే బీజేపీ, జనసేన,తెలుగు దేశం కూటమీ 2024 ఆంధ్రప్రదేశ్ లో విజయం సాధించింది. ఇప్పుడు తెలంగాణ లో కూటమి వస్తుంది అనే జ్వరం తోనే.. గాయి గాయి చేయడం వలన ప్రయోజనం ఉండదు, మళ్ళీ ప్రజల్లో ఉండాలి, కాలం తో ప్రయాణం చెయ్యాలి. ప్రజల అభిప్రాయాలకు గౌరవం ఇవ్వాలి, తిరిగి బి ఆర్ యెస్ భవిష్యత్తును వెతుక్కోవాలి. దాడులు చేస్తాం అంటే... సరికాదు ఆ మాటకు వస్తే కూటమి తో కాంగ్రెస్ కే నష్టం కాని కాని బిఆర్ఎస్ కు ఎందుకు ఐరానా పడుతోంది అర్ధం కావడం లేదు



**వి, అయోధ్య రామయ్య**
ఎడిటర్ :
వాస్తవమే గమ్యం!గమనం!!

### రేవంత్ రెడ్డి ఒక అభినవకల్కి అవతారం..

ఆయన రాజకీయ కెసిఆర్ స్పీడ్ కు కళ్లెం వేసిన అభినవ కల్కి గా పేరున్నది, ఆయన కాంగ్రెస్ అరంగేట్రం చేసే వరకు కాంగ్రెస్ లో కెసిఆర్ కు సమస్కందులు లేరని అందరికి విదితమే. కెసిఆర్ మాటకారితనం రాజకీయ వరవడిని కట్టడి చేయలేక రాజకీయ శ్రోతలుగా మిగిలిపోయిన వాళ్లంతా సీఎం రేవంత్ రెడ్డి కాళ్లకు బంధాలు వేయాలి అని చూస్తున్నారు. కాని రేవంత్ రెడ్డి లేని కాంగ్రెస్ ను ఆ పార్టీ తెలంగాణ లో చూడాలి అనుకుంటే... మళ్ళీ కెసిఆర్ అండ్ కూటమికి తెలంగాణ లో రాజకీయప్రాణాలు, జవాసత్వాలు వచ్చినట్లు భావించాల్సి ఉంటోంది అని కాంగ్రెస్ కాంగ్రెస్ అధిష్టానం తెలుసుకోవాలి, అని ప్రజల అభిప్రాయాలు, విశ్లేషణ లు ఉన్నాయి

# కుట్రదారులను పట్టుకోవాల్సిందే !

**న్యూఢిల్లీ :** 2008 ముంబయి దాడుల కుట్రల వెనక ఎవరెవరు ఉన్నారన్నది బయటకు రావాల్సి ఉంది. ఈ కేసులో పాకిస్థాన్ ప్రమేం ఉన్నట్లు భారత్ గట్టి ఆధారాలు సేకరించినా పాక్ తోసిపుచ్చింది. అయితే ప్రపంచం ముందు పాక్‌ను దోషిగా నిలబెట్టడంలో భారత్ విజయం సాధించింది. కసబ్ తదితరులను ఉరితీసాక కూడా పాక్ ఉగ్రవాదాన్ని ఎప్పటికప్పుడు ప్రపంచ వేదికలపై భారత్ ఎండగడుతూనే ఉంది. ఇదే క్రమంలో పాక్‌కు కూడా గట్టిగా బుద్ధి చెప్పేలా చర్యలు తీసుకునేందుకు వెనకాడడం లేదు. గతంలో పాలకులు పాక్ పట్ల నిర్లిప్తంగా వ్యవహరించారు. ఎన్నిమార్లు అవకాశాలు వచ్చినా వదిలేశారు. అవే ఇప్పుడు మనకు శాపంగా మారాయి. పాక్‌తో యుద్ధం, బంగ్లాదేశ్ విముక్తి తదితర సందర్భాల్లో పాక్‌ను తుదముట్టించివుంటే ఇవాళ ఈ దుర్గతి పట్టేది కాదు. తాజాగా ఇప్పుడు తహవ్వుర్ రాణాను రప్పించడంలో భారత్ కృషి మరువలేనిది. ఇదే సందర్భంలో రాణా నుంచి వివరాలు సేకరిస్తే..ముంబై దాడుల వెనక ఉన్న పెద్ద తలకాయల పేర్లు బయటపడగలవు. అయితే రాణా అంత సులువుగా బయటపడతాడని అనుకోవడానికి లేదు. ఇకపోతే భారత్ పట్ల నరనరాన వ్యతిరేకతను నింపుకున్న రాణా ముంబై దాడుల కోసం ఎంతగా తెగించాడన్నది ప్రపంచ దేశాలతో పాటు పాక్‌కు కూడా అర్థం అయివుంటుంది. ముంబై దాడుల వెనక ఉగ్రవాదులుగా మారిన ఇద్దరు స్కూల్ ఫ్రెండ్స్ మాస్టర్ మైండ్స్‌గా వ్యవహరించారు. 166 మంది ప్రాణాలు పొట్టన పెట్టుకొన్నారు. అమెరికా చట్టాల్లోని లొసుగుల్ని వాడుకొని భారత్‌కు దొరక్కుండా తప్పించుకోవాలని విశ్వప్రయత్నం చేశారు. చివరికి ఒకరిని జాతీయ దర్యాప్తు సంస్థ భారత్‌కు తీసుకొచ్చింది. మరొకరు అమెరికా జైల్లోనే ఇప్పటికీ ఉన్నాడు. వారిద్దరే తహవ్వుర్ రాణా, డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ. వీరిద్దరి వయస్సు 64 ఏళ్లు. వీరిని గుర్తించి ఇరికించడం లో ఎన్ఐఎ తీవ్రంగా కృషి చేసింది. వీరిద్దరూ పాక్‌లోని హసన్‌అబ్దుల్‌లోని సైనిక అకాడమీ అయిన క్యాడెట్ కాలేజ్ (సీసీహెచ్)లో చదువుకున్నప్పటి నుంచి మిత్రులు కావడం, తరవాత ఉగ్రవాదులు గా మారడం గమనించాలి. ఇక్కడ బోర్డింగ్ స్కూల్, కాలేజ్ నిర్వహిస్తున్నందున వీరిద్దరూ ఇక్కడ చేరారు. తరవాత మిత్రులుగా మారారు. 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటాయి. వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వీటిలోకి ఎంపిక చేస్తారు. డేవిడ్ హెడ్లీ పాకిస్థానీ దౌత్యవేత్త, బ్రాడ్‌కాస్టర్ అయిన దావూద్ సయ్యద్ గిలానీ, ఓ అమెరికా జాతీయురాలికి పుట్టాడు. ఆ తర్వాత గిలానీ కుటుంబం పాక్‌కు వలస వెళ్లింది. అక్కడే హెడ్లీ సీసీహెచ్‌లో చేరాడు. ఇక తహవ్వుర్ రాణా 1961లో ఓ హైస్కూల్ ప్రిన్సిపల్ కుటుంబంలో జన్మించాడు. ఇతడూ సీసీహెచ్‌లోనే చేరాడు. అక్కడే తొలిసారి హెడ్లీ-రాణా మిత్రులుగా మారారు. అక్కడి నుంచే వారి ఉగ్రరచనలకు బీజం పడిందని చెప్పాలి. ఆ తర్వాత కాలంలో హెడ్లీ తల్లితో కలిసి అమెరికా లోని ఫిలడెల్ఫియాకు వెళ్లిపోయాడు. అక్కడ అతడు మాదక ద్రవ్యాల వ్యాపారం, కీలక సమాచారాన్ని ఏజెన్సీలకు విక్రయించేవాడు.

# అట్టడుగు వర్గాలను ఆదుకోవడంలో నిర్లక్ష్యం

### శ్రామికులను విస్మరిస్తున్న ప్రభుత్వాలు

**న్యూఢిల్లీ :** సామాజిక న్యాయం అంటే సమాజంలో అట్టడుగున ఉన్న దళితులు, ఆదివాసీలు, బడుగు బలహీనవర్గాలవారు ఇతర కులాలతో పాటు సమానంగా అభివృద్ధి కావడం. అంటరానితనం, కుల వివక్ష అంతం కావాలి. బలహీనులపై దాడులు చేసిన మోతుబరులతో రాజీ కుదిర్చే అధికార యంత్రాంగం తీరు మారి, 'చట్టం తన పని తాను చేసుకునేలా' రూపొందడం విధానాల మార్పు ద్వారానే సాధ్యం. గిరిజనులు కేంద్రీకరించివున్న 30 మండలాల్లో సగం ఆవాసాలకు కనీసం రోడ్డు కూడా లేదని రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు ఘోషిస్తున్నాయి. మహిళపై నేరాలు నానాటికీ పెచ్చరిల్లుతు న్నాయి. దళిత, గిరిజన, వెనుకబడిన తరగతులు, మహిళలు, మైనార్టీ తరగతుల సమస్యల పరిష్కారానికి రాయితీలు కల్పించడం మాత్రమే పరిష్కా రం కాదు. శ్రామికులకు, ఆరుగాలం కష్టపడ్డ అన్నదాతలకు శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడంలేదు. వారి కష్టఫలితం వారికి దక్కితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. అదే విధంగా కార్మికులకు కనీసవేతనం 18 వేలు చెల్లించడంతోపాటు, కార్మిక చట్టాలను పటిష్టపర్చడం అవసరం.అప్పుడో ఇప్పుడో నష్ట పరిహారం లేదా సబ్సిడీ ఇవ్వడం కాకుండా పంట పండించడానికి చేసిన ఖర్చుకు 50 శాతం అదనంగా ధర రైతుకు చెల్లించేలా చట్టం చేయాలి. కౌలురైతులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపట్ల ప్రత్యామ్నాయ కార్యక్రమం స్పష్టమైన డిమాండ్లు రూపొందించింది. యువ ఉద్యోగులు, ఉపాధ్యాయుల మెడ మీద కత్తిలా వేలాడుతున్న సిపిఎస్ విధానాన్ని తెచ్చింది వాజ్‌పారు ప్రభుత్వమే. మన్మోహన్ సింగ్‌తో పాటు రాజశేఖరరెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వాలు దాన్ని యధాతథంగా అమలు చేశాయి. సిపిఎస్ రద్దు చేస్తామని 2014లో హామీనిచ్చిన చంద్రబాబు ఆ ఊసే ఎత్తలేదు. పెట్టుబడిదారీ విధానాన్ని అమలు చేస్తున్న ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు ఖజానాను సంపన్నులకు దోచిపెట్టడమేగాక అవినీతిని పెంచి పోషిస్తున్నాయి. ప్రపంచబ్యాంకు ఆదేశిత సంస్కరణలు, జలయజ్ఞం వగైరా అవినీతి అందరికీ తెలిసిందే! అవినీతి రహితంగా ప్రభుత్వ పాలన, పారదర్శకంగా నిర్ణయాలు, పంచాయతీలకు మున్సిపాలిటీలకు నిధులు వంటి అంశాలను ప్రత్యామ్నాయ కార్యక్రమం పేర్కొంది. రాజకీయ అవినీతిని అంతం చేయడం ప్రత్యామ్నాయ శక్తులకే సాధ్యం. ఎన్నికల సంస్కరణలు, ప్రధానంగా దామాషా ఎన్నికల విధానం నేటి అవసరం. మౌలికమైన భూమి సమస్య మొదలు విశ్వ వ్యాపితమైన పర్యావరణ అంశం వరకు అనేక విషయాలపై ప్రత్యామ్నాయ కార్యక్రమం పూర్తిగా సామాన్య పజల కోర్కెలను ప్రతిబింబించేదిగా వుంది. సంపన్నుల కొమ్ముకాసే చర్యలవల్ల కొద్దిమంది కోటీశ్వరులవుతున్నారు. కాబట్టి ఈ విధానాలకు ప్రత్యామ్నాయం రావాలి.

# అప్పులతో ఎంతకామీ పాలన !

**న్యూఢిల్లీ :** ఉచిత పథకాలతో ఆర్థిక పరిస్థితి ఎలా దెబ్బతిందో చూస్తున్న మనం..ఇంకా అలాంటి వాటి కోసం కక్కుర్తి పడుతున్న రాజకీయనేతల కారణంగా అభివృద్ధి కుంటుపడుతోంది. ఇకపోతే ప్రతిదానికి కేంద్రాన్ని దేబిరించే పరిస్థితి పోవాలి. ఆదాయం ఉన్నమేరకు ప్రణాళికలు ఉండాలి. అప్పులు చేసి, ఉచిత పథకాలను కొనసాగించే దౌర్భాగ్యం సరికాదు. సొంతంగా రాష్ట్రాలను అభివృద్ధి చేసి, ఆదాయాలను సంపాదించి పెట్టేలా చేయాలి. ఉమ్మడి ఎపి నుంచి విడివడ్డ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఇప్పుడు ఆర్థికంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. లక్షల కోట్లు అప్పులు చేసినా ప్రజల సమస్యలు తీరలేదు. అయినా పాలకుల్లో మార్పు కానరావడం లేదు. ఉచిత పథకాలు వద్దని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పదేపదే హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా పాలకులు పట్టించు కోవడం లేదు. కిలో రూపాయికే సన్నబియ్యం గురించి తెలంగాణ కాంగ్రెస్ పాలకులు గొప్పలు చెబుతున్నారు. ఎప్పుడో 40 ఏళ్ల క్రితం నాటి సిఎం ఎన్టీఆర్ ప్రవేశ కిలో రెండురూపాయల బియ్యం పథకాన్ని ఓటుబ్యాంక్ రాజకీయాలకు ఉపయోగించు కుంటున్నారు. దీంట్లో జరుగుతున్న దుబారా పట్టించుకోవడం లేదు. అభివృద్ధిచేయడం ద్వారా సంపద సృష్టించి ప్రజలను స్వయం సమృద్ధిగా బతికేలా చేయాల్సిన నేతలు ప్రభుత్వ ఖాజానాను కొల్లగొట్టి దోచిపెడుతున్నారు. డబ్బుల పందేరం వల్ల అభివృద్ధి ఆగిపోయి..రాష్ట్రం దివాళా తీస్తున్నా పట్టించుకోని నేతల కారణంగా అన్ని రంగాల్లో వైఫల్యాలను చూస్తున్నాం. ప్రజలకు మేలు చేసే పనులు చేసి ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలవాల్సిన నేతలు పథకాల పేరుతో ప్రజలను ఓటు బ్యాంకుగా తయారు చేసుకుంటున్నారు. ఈ పందేరం అభివృద్ధి పనులపై ఖర్చు పెట్టి ఉంటే ఆయా రంగాలు పురోగమించేవి. కనీస మౌళిక వసతులు సాగు, తాగునీరు. రోడ్లు, డ్రైనేజీలు, స్కూళ్లు, ఆస్పత్రులపై ఖర్చు పెట్టడం లేదు. వీటికి కేటాయింపులు కూడా తక్కువే. కేవలం పెన్షన్లు, ఉచితబియ్యం ఇవే ఇప్పుడు ప్రధాన ఎజెండాగా అమలవుతున్నాయి. జగన్ హయాంలో బటన్ నొక్కుడుతో రాష్ట్ర ఖజానాను దివాళా తీయించారు. విశాఖలో ఆకశ హర్మ్యాల లాంటి భవంతులను కట్టుకున్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కూడా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులకు డబ్బులు వృధా చేశారు. అప్పనంగా డబ్బులు వెనకేసుకున్నారని ఆరోపిస్తున్న ప్రస్తుత పాలకులు వీటిపై నిజాయితీగా విచారణ జరిపించి, శిక్ష పడేలా చేయలేక పోతున్నారు. పారిశ్రామిక అభివృద్ధి చేసివుంటే కనీసం నిరుద్యోగం తీరేది. ఉత్పాదక రంగం అభివృద్ధి చెందేది. తన ఓటు బ్యాంకు కోసం పాలకులు రాష్ట్రాలను అప్పుల కుప్పగా చేస్తున్న తీరు దారుణం కాక మరోటికాదు. ఎన్ని కుటుంబాలకు నగదు బదిలీ చేశామన్నది కాదు. ఎంతగా అభివృద్ధి సాధించామన్న లెక్కలు తీయాలి. ఇకపోతే పరిశ్రమలకు ప్రాణాధానం విద్యుత్. వేసవి వచ్చే వరకు ఎంత వినియోగం ఉంటుందో లెక్కలు వేయలేక పోతున్నారు. అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి పెంచుకోవడం లేదా..ఉత్పత్తి ఉన్న ప్రాంతాల నుంచి కొనుగోలు చేయడం లాంటి దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం అసమర్థతకు నిదర్శనం. నిజానికి విద్యుత్ ఉంటేనే అడుగు ముందుకు పడే రోజుల్లో ఉత్పత్తిపై వ్యూహం లేకపోవడం దారుణం. కరెంట్‌పై ఖర్చు అన్నది ఉత్పత్తికి, ఉపాధికి బాట వేస్తుందని గుర్తించడం లేదు. కేంద్రంలోని మోడీ కూడా దీనిని పట్టించు కోవడం లేదు. ఇప్పటికే పెంచిన విద్యుత్ ఛార్జీలతో కరెంట్ బిల్లులు ప్రజలకు వాతలు పెడుతున్నాయి. భారీగా పెరిగిన చార్జ్జీలతో గృహ వినియోగదారులకు షాక్ తగులుతోంది. ఇకపోతే బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారంఏటేటా తగ్గుతోంది.